# ః సుందరకాండ పఠనం – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 30.03.2021 ః

**01.** పల్లవి : దీనరక్షకుడఖిల వినుతుడు దేవదేవుడు రాముడు ।
జానకీపతి కొలువుడీ ఘన సమర విజయుడు రాముడు ॥ ॥ దీన ॥

**02.** చరణం : హరుని తారక బ్రహ్మ మంత్రమై యమరిన యర్థము రాముడు ।
సురలగాచి యసురుల నడచిన సూర్యకులజుడు రాముడు ।
సరయునందును ముక్తి చూరలు జనుల కొసగెను రాముడు ।
హరియె యాతడు హరి విరించుల కాదిపురుషుడు రాముడు ॥ ॥ దీన ॥

**03.** చరణం : మునులరుషులకు నభయ మొసగిన మూలమూరితి రాముడు ।
మనసులోపల పరమయోగులు మరుగు తేజము రాముడు ।
పనిచి మీదటి బ్రహ్మ పట్టము బంటు కొసగెను రాముడు ।
మనుజ వేషముతోడ నగజకు మంత్రమాయను రాముడు ॥ ॥ దీన ॥

**04.** చరణం : బలిమి మించిన దైవికముతో భక్త సులభుడు రాముడు ।
నిలిచి తనసరిలేని వేలుపు నిగమవంద్యుడు రాముడు ।
మెలుపు శ్రీ వేంకటగిరీంద్రము మీది దేవుడు రాముడు ।
వెలసె వావిలిపాటిలోపలి వీర విజయుడు రాముడు ॥ ॥ దీన ॥

\- - -